వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ బోర్డు డైరెక్టర్‌గా డాక్టర్ బిందుమీనన్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: డాక్టర్ బిందుమీనన్, సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, అపోలో స్పెషలిటీ హాస్పిటల్స్ నెల్లూరు, వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ బోర్డు డైరెక్టర్ గా ఎన్నికయ్యారు. 2024-2028, బోర్డు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. అదనంగా, 2024 పొలట్జుక్కి అడ్వకసీ లీడర్‌షిప్ ఫోరమ్‌లో సలహాదారులుగా నియమితులయ్యారు.ఫోరమ్ నిర్వాహకులు ఆమెను స్వాగతించడంలో సంతోషంగా ఉన్నారు, ఆమె కొత్త అడ్వకేట్ క్లాస్‌తో తన అడ్వకేసీ అనుభవాలను పంచుకోవడానికి. సలహాదారిగా, డాక్టర్ బిందు మీనన్ అధునాతన నాయకత్వ-అభివృద్ధి శిక్షణలో పాల్గొనాలని, అడ్వకేసీ ప్రయత్నాలలో తమ సహచరులను కోచ్ చేయడానికి మరియు ప్రేరేపించడానికి వ్యూహాలను సంపాదించాలని అడిగారు. ఈ శిక్షణ సమయంలో 2024 అడ్వకేట్ క్లాస్రూపకల్పనను సమీక్షించి, ఆమెకు ఆన్‌సైట్ డ్యూటీలు నిర్వహించడానికి సన్నద్ధమవుతారు. ఈ సందర్భంగా నెల్లూరు లోని అపోలో స్పెషలిటీ ఆసుపత్రిలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆసుపత్రి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ ఆసుపత్రి యూనిట్ హెడ్ బాలరాజు లు పాల్గొని ఆమెను అభినందించారు.

విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 9, జూన్ 2024 4పేజీలు

రామోజీరావు తెలుగు వెలుగు....ఆయన మృతి తీరని లోటు

టీడీపీ జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు

విశాలాంధ్ర–కొండాపురం: ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు అస్తమయంపై టీడీపీ జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు పొలినేని రమేష్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని అన్నారు. అక్షర యోధుడుగా పేరున్న రామోజీ తెలుగు రాష్ట్రాలకు, దేశానికి అందించిన సేవలను రమేష్ గుర్తు చేసుకున్నారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయన తిరిగి కోలుకుంటారని తామంతా భావించామని...కానీ ఇలాంటి వార్త వినాల్సి వస్తుందని అనుకోలేదని అన్నారు. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్రవేసిన రామోజీ తెలుగు ప్రజల ఆస్తి అని....ఆయన మరణం రాష్ట్రానికే కాదు దేశానికి కూడా తీరని లోటని రమేష్ అభిప్రాయ పడ్డారు. సమాజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరం అని రమేష్ అన్నారు. ఈనాడు గ్రూపు సంస్థల స్థాపనతో వేల మందికి ఉపాధి కల్పించారని అన్నారు. మీడియా రంగంలో రామోజీ ది ప్రత్యేకమైన శకం అని కొనియాడారు. ఎన్నో సవాళ్లను, సమస్యలను అధిగమించి...ఎక్కడా తలవంచకుండా రామోజీ విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. దశాబ్దాల తన ప్రయాణంలో అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజ హితం కోసం రామోజీరావు పనిచేశారని అన్నారు. మీడియా రంగంలో ఆయనొక శిఖరమని, ఆయన ఇక లేరు అనే విషయాన్ని తాము జీర్ణించుకోలేక పోతున్నామని వ్యాఖ్యానించారు. రామోజీ అస్తమయంపై కుటుంబ సభ్యులకు, ఈనాడు గ్రూపు సంస్థల సిబ్బందికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

నెల్లూరు సమగ్రాభివృద్ధి వ్యూహాత్మకంగా అడుగులు: ఎమ్మెల్యే నారాయణ

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: సార్వత్రిక ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందించిననెల్లూరునగర నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలాఇక ప్రతి క్షణం ప్రజల కోసమే క్షేత్రస్థాయి నుంచి పని చేయడం జరుగుతుందని నగర ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు గోమతినగర్ క్యాంపు కార్యాలయంలో ఆయన నగర ప్రెసిడెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నెల్లూరు నగర సమగ్రాభివృద్ధిపై వ్యూహాత్మకంగా అడుగులు వేసేందుకు టీడీపీ శ్రేణులతో డాక్టర్ పొంగూరు నారాయణ సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుతం అస్తవ్యస్తంగా మారిన అభివృద్ధిని రానున్న కాలంలో ఓ కార్యచరణ ప్రకారం గాడిలో పెట్టేందుకు సమాలోచనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు రాజానాయుడు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధుతో పాటు నగర నియోజకవర్గ పరిధిలోని అన్నీ డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామోజీరావు మరణం పత్రికా రంగానికి తీరని లోటు: దామా అంకయ్య

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: పద్మవిభూషణ్ రామోజీరావు మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య నెల్లూరులో పుట్టిన సారావ్యతిరేక ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర కీలకంప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఉద్యమం విజయవంతం కావడాన్ని బాధ్యతగా భావించారుసారా వ్యతిరేక ఉద్యమ అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆరోజు కీర్తిశేషులు వావిలాల గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగినటువంటి పోరాటంలో ఆనాడు ఈనాడు దినపత్రిక ఎంతో ప్రోత్సాహాన్ని అందించిందని అన్నారు. 50 ఏళ్ల ప్రస్థానంతో ప్రతి తెలుగు కుటుంబానికి ఈనాడు పత్రికతో అనుబంధం ఏర్పరచడంలో విజయవంత మయ్యారు. ఈనాడు పఠనంతోనే లక్షలాది తెలుగు కుటుంబాల దినచర్య ప్రారంభమయ్యేలా పత్రికను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఏరంగంలోఅయినానీతి,నిజాయతీలతో పనిచేసి సక్సెస్ సాధించడం ద్వారా తెలుగు ప్రజలకు ఐకాన్ గా నిలిచారు. ఈనాడు, ఈటీవీలో తెలుగు భాష పరిరక్షణకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈరోజు రామోజీ రావు మరణం తెలుగు ప్రజలందరికీ తీరనిలోటు అని దామా అంకయ్య అన్నారు. అదేవిధంగా రామోజీరావు మృతి పట్ల సిపిఐ నా ఏ జిల్లా మాజీ కార్యదర్శి వి రామరాజు, రైతు సంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐనగర కార్యదర్శి అరిగేలా నాగేంద్ర సాయి తదితరులు రామోజీరావు మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తాం: ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా భావించి "పోలీస్ వెల్ఫేర్ డే" నిర్వహించిన జిల్లా యస్పి. ఆరీఫ్ హఫీజ్అర్జీలను స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని భరోసా కల్పించారు.పారదర్శకతతో కోరుకున్నచోటుకే ఖాళీల ఆధారంగా స్థాన చలనంచేసిన జిల్లా యస్పి విధి నిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగాగైర్హాజరు అవుతూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. పరిపాలనవిభాగ అధికారులకు ఆయా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగు ఆదేశాలు సూచనలు బదిలీలు, గ్రేడ్ ఇంక్రిమెంట్, బదిలీలు, సస్పెండ్ నుండి రిలీవ్, సర్వీసు సంబంధిత సమస్యలు, డిప్యుటేషన్, భద్రత, ఆరోగ్య భద్రత, హౌసింగ్ లోను,అనారోగ్యం కారణంగా బదలాయింపు సంబంధిత అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు అర్జీలు స్వీకరణ. సిబ్బందికి వారికుటుంబ సభ్యులకు రావల్సిన ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి, అపరిష్కృతంగా ఉన్న పనులను తక్షణమే పరిష్కారం నిమిత్తం, తగిన సూచనలు చేసివెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

కార్యకర్త కుటుంబానికి అండగా సిటీ ఎమ్మెల్యే నారాయణ

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని3వ డివిజన్‌కు చెందిన టీడీపీ కార్యకర్త బాబు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని 3వ డివిజన్ ప్రెసిడెంట్ గోవర్ధన్, రమణలు సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఎమ్మెల్యే నారాయణ విచారం వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మృతుడు బాబు భార్య రహమతున్నీసాకు ఆర్థిక సహాయం కింద రూ.50 వేల చెక్కును టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లతోకలిసి నెల్లూరుగోమతినగర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ సిటీ నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణంతీర్చుకునేందుకు తన కుటుంబ సభ్యులతో కలిసి సంక్షేమ నిధిని సమకూర్చడం జరిగిందన్నారు. ఆ సంక్షేమనిధి నుంచి టీడీపీ శ్రేణులనుఅన్ని విధాలా ఆదుకోవడం జరుగుతుందనిభరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజానాయుడు, నగరఅధ్యక్షుడు మామిడాల మధు.తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందికి అభినందనలు

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పట్టణంలో విద్యుత్ అంతరాయం కలవకుండా చెట్లను తొలగించిన విద్యుత్ శాఖ సిబ్బందికి పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు. శనివారం విద్యుత్ తీగలకు అడ్డుగా వేపుగా పెరిగిన చెట్లను విద్యుత్ శాఖ ఏఈ సూచనలతో సిబ్బంది ముందస్తు చర్యలుగా వాటిని తొలగించారు. చెట్ల కొమ్మలను తొలగింపు చర్యలు చేపట్టారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2:40 గంట వరకు చెట్లు తొలగింపు చర్యలతో పలు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ స్తంభాలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పనులు చేపట్టడంతో పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

రామోజీరావుకు చెంచలబాబు నివాళులు

విశాలాంధ్ర-ఉదయగిరి: ఈనాడు సంస్థ అధినేత చెరుకూరి రామోజీరావు కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల బాబు యాదవ్ ఘన నివాళులు అర్పించారు. శనివారం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో రామోజీరావు పార్థివదేహాని సందర్శించి ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీ రావు మరణం జర్నలిజం రంగానికి తీరని లోటు అన్నారు. ఆయన ఎన్నో సంస్థలు ఏర్పాటు చేసి ఈ దేశంలో ఎందరికో ఉపాధి కల్పించారనీ అన్నారు దేశంలో ఎక్కడ ప్రకృతి విపత్తులు జరిగిన ఆయన సంస్థల ద్వారా ఎందరో పేదలను ఆదుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పవిత్ర సంస్థల అధినేత తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేష్ చౌదరి పాల్గొన్నారు.

రామోజీ రావు మృతి బాధాకరం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రామోజీ గ్రూపు ల అధినేత రామోజీరావు మృతి బాధాకరమని తెలుగు సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్ సభ్యులు బొనిగి శీనయ్య శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు అస్తమయం దేశానికి తీరని లోటుఅన్నారుసినీ పరిశ్రమలోఎన్నో మైలురాలను అధిగమించి టీవీ రంగంలో తనకంటూ ప్రత్యేక తను చాటుకున్న మహినీడని ఆయన కొనియాడారు ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూన్నారు ఈటీవీలో ప్రసారమైన పలుసీరియల్స్ కునేను ప్రొడక్షన్ మేనేజర్ గా పనిచేసిన సమయంలో రామోజీరావుతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు చిన్నా పెద్ద అనేతేడా లేకుండా అందరితో ఆప్యాయంగా ఉండేటువంటి రామోజీరావు ఇక లేరు అనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని తెలిపారు. సినీ, మీడియా, రంగంలోనూతన వరవడిని సృష్టించిన మహా మనిషి రామోజీరావు అని ఆయన సందర్భంగా ఆయన సేవలను కొనేయాడుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలనిభగవంతునిప్రార్థిస్తుకుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మాలే పాటిని కలిసిన

యువ న్యాయవాది వెంకటరమణయ్య

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడుని శనివారం బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఇర్ల వెంకటరమణయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ఆయన నివాసంలో న్యాయవాది వెంకట రమణయ్య కలిసి సుబ్బా నాయుడుకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట రమణయ్య మాట్లాడుతూ సుబ్బానాయుడు ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

రామోజీరావుమృతి పట్ల

వేమిరెడ్డి దంపతులు ప్రగాఢ సంతాపం

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ఉన్నత విలువలతో,ఉత్తమ ప్రమాణాలతో మీడియారంగంలో అనేక సంస్కరణలు తెచ్చినరామోజీ రావు మరణం తెలుగు జాతికి తీరని లోటు. రామోజీరావు విలువలకు పెద్దపీట వేస్తూ అనేక రంగాల్లో అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. రామోజీ ఫిల్మ్ సిటీ, మార్గదర్శి, ప్రియ, ఈనాడు, ఈటీవీ వంటి సంస్థల ద్వారా వేలాదిమందికి ఉపాధినిస్తున్నారు. రామోజీరావు సేవలు తెలుగు జాతి ఉన్నత వరకు ఎప్పటికీ నిలిచి ఉంటాయి. తుపానులు, కరువు, వరదలువంటి ప్రకృతివిపత్తుల్లో, కరోనా సమయంలో ఈనాడు సంస్థల తరఫున ఆయన చేసిన సేవాకా ర్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయి. 50 ఏళ్ల ప్రస్థానంతో ప్రతి తెలుగు కుటుంబానికి ఈనాడు పత్రికతో అనుబంధం ఏర్పరచడంలో ఆయన సఫలీకృతం అయ్యారు. సాంఘిక దురాచారాలు, సామాజిక రుగ్మతలపై తెలుగు జాతిని చైతన్య పరచడంలో ఈనాడు దినపత్రిక పోషించిన పాత్ర అమోఘం.సారా ఉద్యమం,అక్షరాస్యత ఉద్యమం, సమాచారచట్టంపైప్రజలకు అవగాహన కల్పించడం వంటి అనేక పోరాటాల్లో ఈనాడుపాత్ర వర్ణించలేనిదితెలుగు భాషాభివృద్ధి కోసం రామోజీరావు చేసిన కృషి ఎనలేనిది. కలమే ఆయుధంగా సమాజ మార్పు కోసం ఆయన అహర్నిశలు శ్రమించారు. కళలు,పర్యాటకం, ఆతిథ్యం,జర్నలిజం వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన రామోజీ రావ మృతి తెలుగురాష్ట్రాలకే కాదు యావత్ దేశానికి తీరని లోటు. అలాంటి మంచి మనిషికి అశ్రునివాళి అర్పిస్తున్నాం. ఆయన కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు.ఓ ప్రకటనలో తెలిపారు.

హుందా రాజకీయాలకు పెట్టింది పేరు నారాయణ: కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: హుందా రాజకీయాలకు పెట్టిందిపేరులా సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ పనితీరు ఉంటుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరులు ప్రసంశించారు. నెల్లూరు నగర ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన డాక్టర్ పొంగూరు నారాయణ శనివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకుని హ్యాట్రిక్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, యుతనేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలతో భేటీ అయ్యారు. తమ కార్యాలయానికి విచ్చేసినడాక్టర్పొంగూరు నారాయణను వారు మర్యాద పూర్వకంగా ఆహ్వానించి. ఘనంగా సత్కరించారు.సిటీఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన డాక్టర్ పొంగూరు నారాయణ పనితీరును వారు ప్రసంశించారు. హుందా రాజకీయాలకు డాక్టర్ నారాయణ పెట్టిందిపేరని కొనియాడారు. అనంతరం వారు ప్రస్తుత రాజకీయాలకు సంబంధించి పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రాజా నాయుడు, సాబీర్ ఖాన్, చెక్క సాయి సునీల్, అరవ శీను, కార్పొరేటర్లు మురారి, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వార్లను దర్శించుకున్న

ఎమ్మెల్యే కురుగొండ్ల దంపతులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రాని దర్శించుకోన్న వేంకటగిరి నియేజకవర్గ టిడిపి ఎం ఎల్ఏ కురుగొండ్ల రామకృష్ణ. ఐదేళ్ల లో శక్తి వంచన లేకుండా అన్ని విధా లా అభివృద్ధి చేస్తామననిఅయన తెలియజెసారు పెంచలకోన దేవస్థా న ఉప కమీషనర్ మరియు కార్య నిర్వాహక అధికారి కె.విజయసాగర్ బాబు, ప్రత్యేకంగా ఆలయ ప్రధాన అర్చకులు రామయ్య స్వామి, పెం చల పెంచల స్వామి,పండితులు అర్చికులు నాగ రాజు స్వామి, మలి కార్జున్ స్వామి, అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వ హించి,పెనుశీల లక్ష్మీ నరసింహస్వామి స్వామివారి కండు వా వేసి వేద అశ్విర్వచనం చేసి, స్వామి వారి ప్రసాదాలను ఎమ్మెల్యే కురుగండ్ల రామకృష్ణ దంపతులకు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు, అర్చకులతో కోన అభి వృద్ధి చేయవలసిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెంచలకోన పుణ్య క్షేత్రానికి చేయవలసిన మాస్టర్ ప్లాన్ ను ఎమ్మెల్యే కి తెలియజెసారు.

మాలకొండ ఆలయ హుండీ లెక్కింపు

ఆదాయము రూ 14.87.405

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలం లోని అయ్యవారిపల్లి పంచాయతీలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ ఆదాయము వివిధ రూపాలలో రూ 14.87.405 రూపాయలు వచ్చినట్లు శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి డిప్యూటీ కమిషనర్ కేవీ శ్రీనివాసరావు తెలియజేశారు.

నోబుల్ టీచర్స్ అసోసియేషన్

సంబరాలు

విశాలాంధ్ర- పీలేరు:- నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇది ఉద్యోగ విజయం గా భావిస్తూ ఈరోజు పీలేరు స్థానిక టీటీడీ కళ్యాణ మండపం నందు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు గత ప్రభుత్వంలో ఎన్నో అనాలోచితం నిర్ణయాల వలన విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. ప్రస్తుతం ఏర్పడు తున్న నూతన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం అవుతాయని విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని అలాగే ఉద్యోగస్తులతో స్నేహ పూర్వకంగా మెలిగే ప్రభుత్వంగా భావిస్తున్నామని రాబోయే కాలంలో ఉద్యోగస్తులకు ఎటువంటి ఆర్థికపరమైనటువంటి నష్టం గానీ ఉద్యోగపరమైనటు వంటి నష్టంగాని కలగజేయరని భావిస్తున్నామని తెలియజేశారు విద్యా వ్యవస్థలో చాలా మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది అదేవిధంగా పూర్వ వైభవాన్ని ప్రభుత్వ పాఠశాలకు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎన్ టి ఏ నాయకులు ఏం రెడ్డి రమేష్ బాబు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి పోతంశెట్టి రమేష్ అదేవిధంగా పచ్చార్ల సుధాకర్ డిమాండ్ చేశారు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందించి తెలుగు మీడియం కూడా తిరిగి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తరిగొండ సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యావ్యవస్థలోనే యాప్స్ రద్దుచేసి ఉపాధ్యాయులను వత్తిడి నుంచి కాపాడాలని తెలియజేస్తూ గత ప్రభుత్వం తీసుకున్నటువంటి 117 జీవోను రద్దు చేసి ఒకటి నుంచి ఐదు వరకు ఒక పాఠశాలలోనూ ,6 నుంచి 10 వరకు ఒక పాఠశాలను విద్యార్థులు ఉండే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు అదేవిధంగా నాడు నేడు వ్యవస్థలో జరిగినటువంటి అవకతవకలకు ప్రధానోపాధ్యాయులను బాధ్యులను చేయకుండా కాంట్రాక్టర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు.గత ప్రభుత్వం ఉద్యోగుల బకాయిలు పెండింగ్ లో పెట్టిందని పెండింగ్ బకాయిలు విడుదల చేయుటకు నూతన ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. అలాగే నూతన పిఆర్ సీ, డి ఏ, సీపీయస్ రద్దు విధానం పై సానుకూలంగా స్పందించాలని కోరారు.

అంబరాన్నంటిన టిడిపి సంబరాలు

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలం టిడిపి నేతలు శనివారం జలదంకి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంబరాలు మిన్నంటాయి. మండలం నలుమూలాల నుంచి తెలుగుదేశం, జనసేన బిజెపి నేతలు తరలిరాగా, తెలుగుదేశం పార్టీ విజయోత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయి. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా సాగింది. ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి మరల ముఖ్యమంత్రి కావడం రాష్ట్రం చేసుకున్న అదృష్టంగా పేర్కొన్నారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడిపి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పాదాభివందనం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు వంటేరు జయచంద్ర రెడ్డి, నాయకులు పూనూరు భాస్కర్ రెడ్డి, కంచర్ల వినోద్, నిమ్మలపల్లి రామచైతన్య, తిరుమలరెడ్డి, ఏగూరి రఘు, ఉప్పుటూరి సుధీర్, రామకృష్ణారెడ్డి, చిట్టా బత్తిన మస్తాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా ఉండాలి సిఐ

విశాలాంధ్ర-ఉదయగిరి: ఉదయగిరి సర్కిల్ పరిధిలోని అన్ని మండలాల గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా కలిసిమెలిసి ఉండాలని సిఐ వెల్లుల గిరిబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక పట్టణంలో పలు వీధుల్లో సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో ప్రజలు సార్వత్రిక ఎన్నికలు ముగియడం ఎన్నికల కోడ్ తీసివేయడం జరిగిందని ప్రజలు ప్రశాంతంగా ఉండాలని వారికి సీఐ వెల్లుల గిరిబాబు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి గొడవలకు తావులేకుండా ప్రశాంతంగా ఒకరికొకరు కలిసి మెలిసి ఉండాలని ఎన్నికల వరకే పార్టీలని అనంతరం అందరూ కుటుంబ సభ్యుల ఉండాలన్నారు. గొడవలకు పాల్పడి పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోదర భావంతో కలిసి మెలిసి ఉండడంతో గొడవలు దూరమవుతారని ప్రతి ఒక్కరు గొడవలకు పాల్పడకుండా ప్రశాంతంగా ఎవరి పనులు వారు చేసుకోవాలని పలు సూచనలు చేశారు.

ఇంటూరికి అభినందనలు తెలిపిన యువకులు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : కందుకూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఘన విజయాన్ని సాధించిన సందర్భంగా 19 వ వార్డు ఆయన కలిసి అభినందనలు తెలిపారు పూల గుచ్చు అందజేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు నుండి పార్టీ పరంగా సహకారం అందిస్తున్నామనీ వారన్నారు. అలాగే యంగ్ అండ్ డైనమిక్ టిడిపి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుతో భవిష్యతులో జరగబోయే అభివృద్ధి మరియు కార్యక్రమాలకు సహకారం ఎల్లప్పుడు అందిస్తామని చర్చించారు. ఇంటూరిని కలిసిన వారిలో సయ్యద్ సుల్తాన్ ,మసూద్ ,ముస్తాక్ మరియు ఖుతూబ్ , షాకీర్, సమీర్, సందాని తదితరులు ఉన్నారు.

ప్రకాశంలో స్వర్గీయ రామోజీకి ఘన నివాళి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : జర్నలిజం దిక్సూచి చెరుకూరి రామోజీరావు మరణం తెలుగు ప్రజలకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగిస్తుందని ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కాలేజీలో సిబ్బంది, విద్యార్థులతో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయి రాజకీయ నాయకులు సైతం ప్రజాస్వామ్యవాదిగా ప్రశంసలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఒక తెలుగు తేజం అంతరించి నట్లయిందన్నారు. లక్షలాదిమందికి జీవనోపాధి కల్పించి, పలు రంగాల్లో విజేతగా రామోజీ ఒక లెజెండ్ గా నిలిచిపోయారన్నారు. కొద్దికాలం ఆయన సంస్థల్లో పనిచేసి ఆదర్శంగా భావించిన వేలాదిమంది పలు రంగాల్లో నిష్ణాతులుగా నిలిచి ఆయన్ను గుండెల్లో నింపుకున్న తనలాంటి వారికి దైవ సమానమని రామయ్య పేర్కొన్నారు.

ఎన్డీఏ విజయోత్సవం సందర్భంగా
నిరుపేదలకు అన్నదానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జనసేన పార్టీ నాయకులు, ఆంధ్ర రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు టోనీబాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచిన శుభ సందర్భముగా నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండు వద్ద నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పిఠాపురం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన శుభ సందర్భంగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. జనసేన, బిజెపి, టిడిపి కూటమిని ప్రజలు దీవించి ఘన విజయం అందించారు. 175 స్థానాలకు గాను 164 స్థానాల్లో విజయం సాధించడం జరిగినది. అదే విధంగా వైసిపి ప్రభుత్వం జనసేన పార్టీ అధినేతను మానసికంగా ఇబ్బంది పెట్టడం,జనసేన నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం, ఎన్నో రకాలుగా దాడులు చేయటం జరిగిన జనసేనపై ఉన్న అభిమానంతో ప్రజలు అసెంబ్లీలో పోటీ చేసిన 21 స్థానాల్లో రెండు ఎంపీ స్థానాలు గెలిపించి. ఈ ఇవాళ రాష్ట్ర రాజకీయాల్లో కాకుండా దేశ రాజకీయాల్లో కూడా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చక్రం తిప్పుతున్నారు. పవన్ కళ్యాణ్ ను అత్యధిక మెజారిటీ ఇచ్చిన పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అట్లే విధంగా నెల్లూరు జిల్లాలో 10కి 10 స్థానాల్లో గెలిపించిన కుటమి నాయకులకు, కార్యకర్తలకు నెల్లూరు జిల్లా ప్రజలకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఈనెల 9వ తేదీ రెడ్ క్రాస్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.అదే విధంగా 10వ తేదీ ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుండి స్టోన్ హౌస్ పేట ఆర్ఎస్ఆర్ స్కూల్ వరకు బైక్ర్యాలి నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోతురాజు టోనీ బాబు, కాటూరి రాము, లాయర్ శ్రీనయ్య, సుబ్బు, లాయర్ ఝాన్సీ, శ్రీనివాసులు, మనోజ్, నాగేంద్ర, కాకి శివ, జన సైనికులు, వీర మహిళలు పవన్ కళ్యాణ్ అభిమానులు, టిడిపి బిజెపి శ్రేణులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి వార్ల కళ్యాణం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం లో వెలసి యున్న శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ వార్ల ప్రత్యేక పూజలు, అభిషేకాలు స్వామి వార్ల బ్రహ్మోత్సవాల అనంతరం మూడవ శనివారం జనసందోహం తో పెంచలకోన క్షేత్రం భక్తుల సందో హంతో కిటకిట లాడింది.ఆలయ ఉప కమీషనర్ మరియు కార్యని ర్వాహక అధికారి కే.విజయసాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉద యం గం.4అభి షేకం,గం.10.30.కి కళ్యాణోత్సవం, మరియు సాయం త్రం గం.5.30. లకు చెంచులక్ష్మీ ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానా ర్చకులు,వేద పండితుల మంత్రోచ్ఛ రణలతో మంగళ వాయిద్య, గిరిజ నుల వాయిద్య నడుమ సహస్రదీ పాలంకరణ సేవ (ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించారు.

రామోజీరావుకు ఘన నివాళి

విశాలాంధ్ర-ఉదయగిరి: ఈనాడు గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు, చెరుకూరి రామోజీరావు కు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు తెదేపా నాయకులు మాట్లాడుతూ తెలుగు జర్నలిజాన్ని ఓ మలుపు తిప్పిన ఘనత రామోజీరావు గారికి దక్కుతుందన్నారు. ఎన్నో మరపురాని సినిమాలు నిర్మించి, రామోజీ ఫిలింసిటీ నిర్మించి సినిమా ఇండస్ట్రీకి ఎంతో సేవ చేశారు. జర్నలిజం, సాహిత్యం, విద్యలో సేవలందించారన్నారు భారత ప్రభుత్వం గుర్తించి ఆయనకు పద్మభూషణ్, పద్మ విభూషణ్ అవార్డులతో సత్కరించిందన్నారు రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, మండల టిడిపి నాయకత్వంలో ప్రగాఢ సంతాపం తెలియజేశారు. రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చింతబోయిన బయన్న యాదవ్ ,ఓబుల్ రెడ్డి,బొజ్జ నర్సింహులు, నల్లిపోగు రాజా నర్సింహులు, గడ్డం శ్రీనివాసులు, సంధాని,మాభాష,పెద్దవెంకటయ్య, మేస్త్రి వేంకటేశ్వర్లు,మట్ల రామయ్య, సుబ్బయ్య,నాగయ్య,నజీల్, హరీష్ యాదవ్,వెంకటేశ్వర్లు, కాంతరావు, ,బ్రహ్మా రెడ్డి,బాలకృష్ణ ,ఈశ్వర్, రామ్మోహన్, శివకృష్ణ,మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రామోజీరావుకు టిడిపి ఘన నివాళి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఈనాడు గ్రూపు సంస్థ అధినేత రామోజీరావు శనివారం తెల్లవారుజామున హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు పార్టీల నాయకులు ఆయనకు నివాళులర్పించారు. అలాగే ముత్తుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి టిడిపి మండల కార్యదర్శి మల్లికార్జున యాదవ్ పూలమాలవేసి ఆయన మీడియాపరంగా, చిత్ర పరిశ్రమ పరంగా, చిట్స్ ఫండ్స్ ఏర్పాటు చేసి అనేక మందికి జీవనోపాధి కల్పించిన రామోజీరావు అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునిరెడ్డి, అక్కయ్య గారి ఏడుకొండలు, బోలి గర్ల శ్రీనివాసులు, సుంకర శ్రీనివాసులు, ఎల్లయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

తెలుగు ప్రజల భావోద్వేగం రామోజీరావు: బీద రవిచంద్ర

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, అక్షర శిఖరం చెరుకూరి రామోజీరావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్. తెలుగువారితో రామోజీరావుది విడదీయలేని అనుబంధం. జర్నలిజం రంగం లో ఆయన లేని లోటు పూడ్చలేనిది.బుల్లి తెర, సినీ రంగం, పర్యాటకం, ఆతిథ్యం, జర్నలిజం ఇలా ఎంచుకున్న రంగం ఏదైనా రామోజీ రావు తనదైన ముద్ర వేశారు.క్రమశిక్షణ, పట్టుదల, శ్రమించేతత్వం రామోజీరావు ఆభరణాలు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయం, ఆచరణీయం. రామోజీరావు స్నేహశీలి, అజాత శత్రువు. తనకు తానే పోటీ, ఆయనకు ఆయనే సాటి. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తిత్వం ఆయన సొంతం. రామోజీరావు మనల్ని వీడారన్న వార్త బాధిస్తోంది. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకుప్రగాఢసానుభూతి తెలుపుతున్నాను.

అంజనేయ స్వామి గుడికి శ్రీరామనామ ఇటుకలు సమర్పణ

విశాలాంధ్ర-గుడ్లూరు: మండలంలో చెమిడిదపాడు గ్రామ బస్టాండు వద్ద నిర్మాణం లో ఉన్న శ్రీ రామ భక్త భవిష్యత్ బ్రహ్మ శ్రీ పంచముఖ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణానికి గుడ్లూరు వాసవి సిస్టర్స్ ఆధ్వర్యంలో ఒకసారి శ్రీరామ జయ రామ జయజయ రామ అని పలుకుతూ ఒక ఇటుకపై శ్రీరామ అని వ్రాసిన ఇటుకలను స్వామి వారి ఆలయం నిర్మాణం లో వినియోగిస్తారు. ఈ కార్యక్రమం ముందుగా గుడ్లూరు వాసవి సిస్టర్స్ ఆధ్వర్యంలో శని వారం ప్రారంభం అయింది. కావలి వద్ద చలంచర్ల గ్రామం నుంచి 2 వేల ఇటుకలను 18,500 రూపాయలకు గుడ్లూరు వాసవి సిస్టర్స్ తెప్పించి ఈ దైవ కార్యక్రమానికి ముందుగా శ్రీకారం చుట్టారు.ఆదివారం ఉదయం ఇటుకల పై శ్రీరామ నామం జపిస్తూ వ్రాసే కార్యక్రమం ప్రారంభం అవుతుంది అని వాసవి సిస్టర్స్ తెలిపారు. ఇన్నమూరి గరటయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో జరుగుతోంది. శ్రీ రామ నామ మహా మంత్ర జపం చేస్తూ శ్రీరామ నామ ఇటుకలను స్వామి వారికి సమర్పిస్తున్న గుడ్లూరు వాసవి సిస్టర్స్ కు సహాయ సహకారాలు అందిస్తున్న గొల్ల పద్మావతి,ఎయిర్ టెల్ చిన్న, రంజిత, గరటయ్య గార్లకు, ఇందులో భాగస్వాములకు ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు కృతజ్ఞతలు తెలిపారు.

రామోజీరావుకు సంతాపం తెలిపిన ఏపీడబ్ల్యూజే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : అక్షర యోధుధు, తెలుగుజాతిని తిమిరం నుంచి అభ్యుదయం వైపు నడిపించిన దార్శనికుడు , జనాన్ని జాగృతం చేయటమే లక్ష్యంగా అన్యాయంపై తుదిశ్వాస వరకు రాజీలేకుండా పోరాడిన ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతికి ఏపీయూడబ్ల్యూజె కందుకూరు శాఖ సమితి నాయకులు శనివారం సంతాపం తెలిపారు. స్థానిక పోస్టాఫీసు సెంటర్ లోని బి.ఎస్.బి న్యూస్ కార్యాలయంలో ఏపీడబ్ల్యూజే కందుకూరు శాఖ అధ్యక్షులు కొల్లూరి హరిబాబు, ప్రధాన కార్యదర్శి కిస్టొఫర్ ఆధ్వర్యంలో రామోజీరావుకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీడబ్ల్యూజే ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షుడు గాండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనాడు అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త రామోజీరావు అస్తమించినా ఆయన భావాలు నిత్యం ఉదయిస్తూ ఆయన మన మధ్య సజీవంగా ఉంటాడని అన్నారు. ప్రతి కలంలో ఆయన ఆశయం బతికే ఉంటుందని ఆయన తెలిపారు. ఆయన పవిత్రాత్మ కు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు మెంబర్ ఉప్పుటూరు మాధవరావు, ఏపీడబ్ల్యూజే సభ్యులు ద్రోణాదుల అశోక్, నాగభూషణం, బూసి సురేష్ బాబు, మహేంద్ర, వెంకట్, ఎర్రంశెట్టి ఆనంద మోహన్, ద్రోణాదుల సురేష్, శివ, రాజా, గుండెమడుగుల మోజేష్, కృష్ణ బాబు, వంశి, కంచర్ల మల్లికార్జున, యాసిన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుని సన్నిధిలో నారాయణ దంపతులు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని నరసింహకొండలో వెలసి భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతోన్న శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారిని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ, ఆయన సతీమణి రమాదేవి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన నారాయణ, రమాదేవి దంపతులకు నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామివారికి పట్టువస్త్రాలను డాక్టర్ నారాయణ, రమాదేవి దంపతులు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. కాసేపు ఆలయంలో తిరుగాడుతూ అందరితో ఆప్యాయంగా మాట్లాడారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులు ఆకాంక్షించారు.

ఎమ్మెల్యేలకు పీహెచ్‌పిలు అభినందనలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గా గెలుపొందిన వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని వారి నివాసములలో శనివారం, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య ఆధ్వర్యంలో వారిని కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.పి నాయకులు దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాదు, చిట్లూరి వీరయ్య, ఉప్పలపాటి రామదాసు పాల్గొన్నారు.

రామోజీరావు మరణం తెలుగు పత్రిక రంగానికి తీరని లోటు: సోమిరెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: పద్మవిభూషణ్ రామోజీరావు మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేసినసర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.రామోజీరావుతో నాకు దశాబ్దాల అనుబంధం ఉంది. 1991లో నెల్లూరులో పుట్టిన సారావ్యతిరేక ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర కీలకం అన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఉద్యమం విజయవంతం కావడాన్ని బాధ్యతగా భావించారు. సారా వ్యతిరేక ఉద్యమ అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ గా వ్యవహరించిన నన్ను ప్రోత్సహించి రాష్ట్ర స్థాయి గుర్తింపు ఇచ్చారు. ఎన్టీఆర్ సభ పెట్టి సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఇవ్వడం,ఆ వెంటనే అప్పటి సీఎం కోట్ల విజయ భాస్కర్ రెడ్డి సారాను నిషేధించడం. ఈ విషయాల్లో ఈనాడు, రామోజీరావు పాత్ర కీలకం. కరువులు, వరదలు, సునామీ తదితర ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో ఈనాడు సంస్థల తరపున ఆయన చేసిన సేవా కార్యక్రమాలుచరిత్రలోనిలిచిపోతాయి. పత్రికారంగంలో మకుటంలేని మహారాజుగా రామోజీరావు గుర్తింపు పొందారు.ఈనాడు పత్రికను జాతీయ స్థాయిలో నిజాయతీకి మారుపేరుగా,ఏ పార్టీ అధికారంలో ఉన్నా సామాన్య ప్రజల గొంతుకగానడిపించారు.50 ఏళ్ల ప్రస్థానంతో ప్రతి తెలుగు కుటుంబానికి ఈనాడు పత్రికతో అనుబంధం ఏర్పరచడంలో విజయవంతమయ్యారు. ఈనాడు పఠనంతోనే లక్షలాది తెలుగు కుటుంబాలదినచర్యప్రారంభమయ్యేలా పత్రికను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఏరంగంలోఅయినానీతి,నిజాయతీలతో పనిచేసి సక్సెస్ సాధించడం ద్వారా తెలుగు ప్రజలకు ఐకాన్ గా నిలిచారు. ఈనాడు, ఈటీవీలో తెలుగు భాష పరిరక్షణకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలన్నారు. ఈ రోజు రామోజీరావు మరణం తెలుగు ప్రజలందరికీ తీరని లోటు అన్నారు. రాష్ట్రం ఓ పెద్ద దిక్కును కోల్పోయిందన్నారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను.

రామోజీ రావు మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది

- కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : అక్షర శిల్పి, ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతి తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం కావలి టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటని తెలిపారు. ఈనాడు దినపత్రికను స్థాపించి అతి తక్కువ సమయం లోనే పాఠకుల హృదయాలను ఆయన గెలుచుకున్నారని, దిన పత్రిక ద్వారా తెలుగు బాషాభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. బుల్లి తెర, చలన చిత్ర రంగంలోనూ అడుగుపెట్టి ఎంతో మంది కళాకారులకు అవకాశాలు కల్పించారని అన్నారు. ఆయన నిర్మించిన రామోజీ ఫిల్మ్ సిటీ ఒక అద్భుతమని కొనియాడారు. ఆయన మృతి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అక్షర యోధుడు రామోజిరావు

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: కందుకూరులోని పార్టీ కార్యాలయంలో ఇంటూరి నాగేశ్వరరావు రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈనాడు పత్రిక, చానల్స్ ద్వారా కోట్లమందిలో చైతన్యాన్ని నింపి స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేదలను, బాధితులను ఆదుకోవడంలో రామోజీరావు ముందు నిలిచారని, తెలుగు భాషను పరిరక్షించడంలో ఎనలేని సేవ చేశారని అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, ఇంకా పలువురు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నీట్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచిన

నెల్లూరు ఆకాష్ విద్యార్థి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసెస్‌లో జాతీయ అగ్రగామి అయిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్), ప్రతిష్టాత్మకమైన నీట్ యుజి 2024 పరీక్షలో నెల్లూరుకు చెందిన విద్యార్థి పడాల సుహాస్ అత్యుత్తమ ప్రదర్శన చేశారని సగర్వంగా వెల్లడించింది. ఈ విద్యార్థి 720 కు గానూ 715 స్కోర్ చేసాడు. ప్రతిష్టాత్మక మైన నీట్ యుజి 2024 పరీక్షలలో ఆల్ ఇండియా ర్యాంక్ (ఏఐఆర్) 162 సాధించాడు. నెల్లూరు నగరం లో టాపర్ గా కూడా సుహాస్ నిలిచాడు. ఈ అద్భుతమైన ఫీట్ అతని కృషి, అంకితభావం మరియు ఏఈఎస్ఎల్ అందించిన అధిక-నాణ్యత కలిగిన కోచింగ్‌కు నిదర్శనం. ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటించింది.పడాల సుహాస్ 720 కు గానూ 715 స్కోర్ చేయడం ద్వారా ఆల్ ఇండియా ర్యాంక్ (ఏఐఆర్) 162 సాధించాడు. అతని అసాధారణమైన ప్రదర్శన అతని అంకితభావం మరియు కృషిని మాత్రమే కాకుండా ఏఈఎస్ఎల్ యొక్క సమగ్ర కోచింగ్ ప్రోగ్రామ్ యొక్క ప్రభావాన్ని కూడా హైలైట్ చేస్తుంది. సుహాస్ సాధించిన ఘనత ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుంది. సబ్జెక్ట్‌లపై అతని లోతైన అవగాహన మరియు ఒత్తిడిలో రాణించగల అతని సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. అతని విజయగాథ ప్రపంచవ్యాప్తంగా కష్టతరమైన ప్రవేశ పరీక్షలలో ఒకదానిని ఛేదించాలనే లక్ష్యంతో అనేక మంది ఔత్సాహిక విద్యార్థులకు ప్రేరణగా పనిచేస్తుంది. పడాల సుహాస్ నీట్ కోసం సిద్ధం కావడానికి ఏఈఎస్ఎల్ యొక్క తరగతి గది ప్రోగ్రామ్‌లో నమోదు చేసుకున్నాడు, ప్రపంచవ్యాప్తంగా అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షలలో ఒకటిగా నీట్ పరిగణించబడుతుంది. తన అద్భుతమైన విజయానికి కాన్సెప్ట్‌ల పట్ల మెరుగైన అవగాహన మరియు క్రమశిక్షణతో కూడిన అధ్యయన షెడ్యూల్‌ను ఖచ్చితంగా పాటించడం వల్లనే సాధ్యమైనదని అతను వెల్లడించాడు. “ఆకాష్ నాకు రెండు విధాలా సహాయం చేసినందుకు నేను కృతజ్ఞులను చెబుతున్నాను. ఏఈఎస్ఎల్ కంటెంట్ మరియు కోచింగ్ లేకుండా , తక్కువ సమయంలో వివిధ సబ్జెక్టులలో అనేక కాన్సెప్ట్ ను గ్రహించలేను “ అని తెలిపాడు.అసాధారణ విజయాన్ని సాధించినందుకు సుహాస్ ను అభినందించిన , ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) చీఫ్ అకడమిక్ , బిజినెస్ హెడ్ శ్రీ ధీరజ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ, “సుహాస్ సాధించిన ఆదర్శప్రాయమైన ఫీట్‌కి అతనిని అభినందిస్తున్నాము. 20 లక్షల మందికి పైగా విద్యార్థులు నీట్ 2024కి హాజరయ్యారు. అతను సాధించిన విజయం, అతని కృషి మరియు అంకితభావంతో పాటు తల్లిదండ్రుల మద్దతు గురించి ఎంతో చెబుతుంది. భవిష్యత్ లో అతను మరిన్ని శిఖరాలను అధిరోహించాలని అభిలషిస్తున్నాను” అని అన్నారు.అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ డెంటల్ మరియు ఆయుష్ కోర్సులను అభ్యసించాలనుకునే విద్యార్థులకు భారతదేశంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలలో, విదేశాలలో ప్రాథమిక వైద్య అర్హతను పొందాలనుకునే వారికి అర్హత పరీక్షగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రతి సంవత్సరం నీట్ నిర్వహిస్తుంది.